## విధుల్లో సమయపాలన నిర్దిష్టంగా పాటించండి

**కమిషనర్ సూర్యతేజ**



వివరాలు 3లో


## జిల్లా ఎస్పీని కలిసిన దుగ్గి శెట్టి



**నెల్లూరు జెడ్పీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి.కృష్ణకాంత్‌తో జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పలు రాజకీయ అంశాల గురించి వారు చర్చించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే జరిగిన రొట్టెల పండగ విజయవంతానికి జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మంచి సహాయ సహకారాలు అందించి రొట్టెల పండగ విజయవంతానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 27 జులై 2024 | పేజీలు 8

# పెట్రేగుతున్న కుక్కల దాడులు




- వీధుల్లో తిరగలేకపోతున్న ప్రజలు
- బెంబేలెత్తుతున్న చిన్నారులు
- ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు

**కుక్కల బెడదతో ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. శివార్లలో రోడ్ల పక్కనే కోళ్ల వ్యర్థాలను వేయడంతో వీటిని తినేందుకు అలవాటుపడిన ఊర కుక్కలు జనాలపై విజృంభిస్తున్నాయి. రోడ్లవెంట వెళ్లే పాదచారులు, ద్విచక్ర వాహనదారులపై విరుచుకు పడుతూ దాడులు చేస్తున్నాయి. ఈ సంఘటనల్లో పలువురు గాయపడి ఆస్పత్రుల పాలవుతున్నారు.**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఇటీవల కుచ్చికుక్కల దాడులో చాలా మంది గాయాల పాలయ్యారు. పట్టణంలోని పలు వీధుల్లో ఇళ్లలోనే కోళ్లను కోసి వాటి వ్యర్థాలను పరిసరాలు, మురుగునీటి కాలువల్లో పడేస్తున్నారు. దీంతో వీధుల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండడంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. చికెన్ అమ్మకాల్లో భాగంగా కొన్ని వ్యర్థాలను దుకాణాల పక్కనే పడేస్తున్నారు. మరి కొన్ని వ్యర్థాలు, కోడి ఈకలు మొత్తం కలిపి పట్టణం వెలుపల పడేస్తున్నారు.



పట్టణంలోని వందలాది కుక్కలు ఈ వ్యర్థాలను తినేందుకు అలవాటు పడ్డాయి. కుక్కలు గుంపులుగా సంచరిస్తుంటాయి. ఈక్రమంలో అటువైపు వెళ్లే పాదచారులపైన దాడికి దిగుతున్నాయి. పట్టణం నుంచి పల్లెలకు వెళ్లే మార్గాల్లో కాపు కాచి పాదచారులు, ద్విచక్రవాహనాలపై దాడులు చేస్తున్నాయి. ఒంటరిగా వెళ్లాలంటే జనం హడలెత్తి పోతున్నారు. ద్విచక్ర వాహనదారులను చాలా దూరం వరకు వెంబడిస్తూ దాడులకు పాల్పడుతున్నాయి. ఈ సంఘటనల్లో పలువురు గాయాల పాలవుతున్నారు.

**హడలెత్తిపోతున్న జనం :**

విధుల్లో గుంపులుగా వీధికుక్కలు, పిచ్చికుక్కలు సంచరిస్తుండడంతో జనం హడలెత్తి పోతున్నారు. ఒంటరిగా వెళ్లేవారిపై దాడులకు పాల్పడుతున్నాయి. చిన్నారులు ఒంటిరిగా కనిపిస్తే కుక్కలు ముకుమ్మడిగా దాడులు చేస్తున్నాయి. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలపై కుక్కలు దాడులు చేస్తుండటం గమనార్హం. వీధికుక్కలు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి.

-మిగతా 2లో

# నెల్లూరులో ఘోర విషాదం

- కెవిఎన్ఆర్ పాఠశాలలో గోడ కూలి విద్యార్థి దుర్మరణం
- విద్యార్థి మృతిపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి
- రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించిన మంత్రి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలోని ఘోర విషాదం చోటు చేసుకుంది. బీవీ నగర్‌లోని చిన్న కేవిఎన్ఆర్ స్కూలులో గోడ కూలడంతో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి మరణించారన్న విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అమరావతిలోని తన ఛాంబర్‌లో ఉన్న మంత్రి నారాయణకు ఆ సమయంలో అక్కడే ఉన్న మున్సిపల్ కమీషనర్ సూర్యతేజ.. ఈ ప్రమాద విషయాన్ని తెలియజేశారు. పాఠశాలలో గోడ కూలి 9వ తరగతి చదువుతున్న గురు మహేంద్ర (14) అనే విద్యార్థి మృతి దురదృష్ట వశాత్తూ మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టాలని నెల్లూరు జిల్లా డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబ సభ్యుల కు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని హామీ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున రూ.5 లక్షల పరి హారం ప్రకటిస్తున్నట్లు మంత్రి నారా యణ తెలిపారు. నెల్లూరుకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. ప్రభుత్వం తరపున

-మిగతా 2లో

## విద్యార్థిని తండ్రిపై కరస్పాండెంట్ దాడి

- గాయాలు పాలైన బుజ్జి రెడ్డి
- చికిత్స కోసం వైద్యశాలకు తరలింపు
- సోమశిల స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు
- కేసు నమోదు విచారణ



వివరాలు 2లో

### 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా..

# జగన్‌కు మార్పు రాలేదా !

- జగన్ ఢిల్లీ ధర్నా రాజకీయ నాటకం
- కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి

5లో

**ఢిల్లీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేయడం రాష్ట్ర సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు ఉద్దేశించిన రాజకీయ నాటకమని కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు.**




## సీఎంను కలిసిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఢిల్లీలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. ఢిల్లీలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ కార్యక్రమం జరగనుంది. కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబును నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

# విద్యార్థిని తండ్రిపై కరస్పాండెంట్ దాడి

**పుస్తకాల ఫీజు కట్టేందుకు ఆ తండ్రి ప్రైవేటు పాఠశాలకు వెళ్లాడు. కుమార్తె విద్యాప్రగతి, అధిక ఫీజులు వసూలు, అభ్యసనలో తగ్గుదలను ప్రశ్నించడంపై ఇరువురికి వాదోపవాదాలు ప్రారంభమై చివరకు ఘర్షణకు కారణమైన వైనం.**



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంత సాగరం మండలం సోమశిల గ్రామానికి చెందిన ముల్లపాక బుజ్జి రెడ్డి తన కుమార్తె పుస్తకాల ఫీజు కట్టేందుకు ఉప్పలపాడు వద్దగల లిటిల్ ఏంజెల్స్ ప్రైవేటు పాఠశాలకు వెళ్లాడు. పుస్తకాల ఫీజు చెల్లించాక తన కుమార్తె గణితం అభ్యసనలో వెనుకబడి ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పి ఉన్నానని కరస్పాండెంట్ మల్లితో అనడం జరిగింది. పాఠశాలకు వచ్చినప్పుడే ఇవన్నీ గుర్తొస్తాయా మేము చెప్పేది ఇంతేనని ఇష్టం లేకుంటే వేరే పాఠశాలకు తీసుకు వెళ్ళమని కరస్పాండెంట్ తెలిపాడు. ఇదేందని ప్రశ్నించగా తన చెంపపై కొట్టడం జరిగిందని బాధితుడు వాపోయాడు. మరల కొట్టడం జరిగిందని తాను కూడా అతన్ని తోసానని ఆగ్రహించిన అతను వైర్లు, ఇనుప పైపుతో దాడి చేసి గాయపరిచారని తెలిపాడు. తనని అక్కడి సిబ్బంది పట్టుకోవడంతో మరింతగా రెచ్చిపోయి పిడి గుద్దుల వర్షం కురిపించాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబీకులతో కలిసి గాయాల పాలైన తాను సోమశిల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని బుజ్జి తెలిపారు. కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ దశరథ రామయ్య తెలిపారు. ఈ సంఘటనతో పాఠశాల కరస్పాండెంట్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. అభ్యసనలో అభివృద్ధి లేదని ప్రశ్నిస్తే దాడి చేయడం ఏమిటని కుటుంబీకులు ప్రశ్నిస్తున్నారు. కరస్పాండెంట్ ఎప్పుడు దురుసుగానే వ్యవహరిస్తాడని, విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల మర్యాద గౌరవం చూపడని ఆరోపణలు తీవ్రంగా విన వస్తున్నాయి. ఎంఈఓ కాటంరెడ్డిని సంఘటనపై వివరణ కోరగా.. ఈ సంఘటన దురదృష్టకరమని తాను విచారణ చేస్తానని తెలిపారు. కొస మెరుపు ఏమిటంటే.. తనకు గాయాలయ్యాయని సదరు కరస్పాండెంట్ ఆత్మకూరు వైద్యశాలలో చేరడం జరిగింది. సోమశిల పోలీస్ స్టేషన్లో కౌంటర్ ఫిర్యాదు చేయడానికి వెళ్లగా, అతనికి గాయాలు అయిన ఆనవాళ్లు లేకపోవడంతో ఫిర్యాదును పోలీసులు తిరస్కరించారు. ఎంతో బాధ్యతగా వ్యవహరించాల్సిన పాఠశాల యాజమాన్యం ఇలాంటి దాడులకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్ర కోరుతున్నారు.

## నెల్లూరులో ఘోర విషాదం

*(మొదటి పేజీ తరువాయి)*

రూ.5 లక్షల చెక్కును మంత్రి అందించనున్నారు.

**ఘటన స్థలానికి చేరుకున్న కోటంరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు :**

బీవీనగర్‌లోని చిన్న కెఎన్ఆర్ మున్సిపల్ పాఠశాలలో గోడ కూలి విద్యార్థి మృతి చెందాడని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, నగర డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, వేదాయపాలెం నుంచి పీవీ నారాయణ ఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థి మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి వివరాలను సేకరించారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.






ప్రమాద వివరాలు సెల్‌ఫోన్ ద్వారా తెలుసుకుంటున్న మంత్రి నారాయణ







1. మృతుడు విద్యార్థి గురుమహేంద్ర (14) 2. విద్యార్థి మృతికి కారణమైన గోడ ఇదే.. 3. ప్రమాద ఘటన వివరాలు తెలుసుకుంటున్న టీడీపీ రూరల్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

# పెట్రేగుతున్న కుక్కల దాడులు

*(మొదటి పేజీ తరువాయి)*

ఎంత మంది బాధితులుగా మారినా, గాయాలతో వారి రక్తం చిందినా.. నెల్లూరు జిల్లా పూర్తిస్థాయిలో వాటి నియంత్రణకు చర్యలు తీసుకోలేదని ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. పెద్దఎత్తున జిల్లావ్యాప్తంగా పలుకార్యాలయాలకు ఫిర్యాదులు అందడమే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. ఆరోపణలకు బలం చేకూర్చేలా జిల్లాలో కుక్కకాట్ల ఘటనలూ అంతకంతకు పెరుగుతున్నాయి. అధికారిక గణాంకాల ప్రకారమే.. గత ఏడాదిగా వేలకు పైగా కుక్కకాటు ఘటనలు చోటు చేసుకున్నట్లు చెబుతున్నారు. అయిన చర్యలు కానీ మార్పులు రాలేదు.

**ఎటుచూసినా భయం :**

కొద్దినెలలుగా చూస్తే.. చిన్నపిల్లలపైనే కుక్కలు విరుచుకుపడుతున్నాయి. వీధుల్లో తిరిగేందుకు పిల్లలు, వారి తల్లిదండ్రులు భయపడే పరిస్థితి వచ్చింది. నగరంలో ఎప్పుడు కుక్కలు విరుచుకుపడిన ఘటన వెలుగులోకి వచ్చినా.. పిల్లల్ని ఆడుకునేందుకు బయటికి పంపడానికి కన్నవారు పూర్తిగా నిరాకరిస్తు న్నారు. ప్రధానంగా నెల్లూరు కార్పొరేషన్ నుంచి ఆశించిన చర్యలు తమకు కనిపించడం లేదని పలువురు వారంటున్నారు. అధికారుల తీరుతో అసంతృప్తి.. కొన్ని ప్రాంతాల్లో వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతో పాటు యాంటీరేబిస్ వ్యాక్సిన్లు వేస్తున్నా ప్రయోజనం లేకుండా పోయింది. కుక్కల ద్వారా వచ్చే వ్యాధులు విస్తరించకుండా క్యాంపులు నిర్వహించాలని, కుక్కలపై చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు. ఈ కుక్కలు బారిన పడకుండా వాటి నుంచి పిల్లలు, వీధివాసులు భయపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సర్వే చేసి జిల్లాస్థాయిలో ఈ కుక్కలు ఎన్ని ఉన్నాయో.. లెక్క తేల్చాల్సిన అవసరం ఉంది. ప్రజల నుంచి పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నా.. అధికారుల మాటలతో నగరవాసులు సంతృప్తి చెందనట్లుగా కనిపిస్తోంది. స్థానికంగా తమ తమ ప్రాంతాల్లో కుక్కలు భయానకంగా ఉంటున్నాయని, ఎంతో మందిని కరుస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఓ పక్క వర్షాలు, మరో పక్క సీజనల్ వ్యాధులు జిల్లాలో నేడు ఉన్న పరిస్థితిలో అధికారులు చర్యలు సత్వరమే తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ

### విద్యార్థి కుటుంబాన్ని ఆదుకునేందుకు కృషి

### కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం చిన్న కెఎన్ ఆర్ పాఠశాల సన్‌సైడ్ స్లాబ్ కూలి 9వ తరగతి విద్యార్థి కొత్తపాలెం గురు మహేంద్ర మృతి చెందడంతో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ప్రత్యక్షంగా పరిశీలించారు..మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డితోపాటు ఉన్నతాధికారులతో సంఘటన స్థలం నుంచి మాట్లాడారు. సంఘటన ఎలా జరిగింది. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భావి కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఇప్పటికే దీనికి సంబంధించి వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా వచ్చేలా చూశారన్నారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి తమవంతుగా సహాయం అందజేస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థి మృతి చెందడం బాధాకరం : ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని కేఎన్ఆర్ పాఠశాలలో సన్షెడ్ కూలి విద్యార్థి గురు మహేంద్ర మృతి చెందడం చాలా బాధాకరమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి పాఠశాలలో కన్నుమూయడం కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఎంపీ వేమిరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదానికి కారణమైన వారిని ప్రభుత్వం తప్పకుండా శిక్షిస్తుందని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## విద్యార్థి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం

### ప్రకటించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



విద్యార్థి మహేంద్ర

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం బీవీ నగర్ లోని చిన్న కేఎన్ఆర్ హైస్కూల్లో శుక్రవారం ప్రమాదవశాత్తు గోడ కూలి మరణించిన 9వ తరగతి విద్యార్థి మహేంద్ర కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రకటించిందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ప్రకటనలో తెలిపారు. శనివారం మంత్రివర్యులు, శాసనసభ్యుల చేతుల మీదుగా విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంఘటనా స్థలాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఆర్డీఓ మలోల, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, తదితరులు కేఎన్ఆర్ స్కూల్ వద్దకు వచ్చి కలెక్టర్ సూచించిన విధంగా ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, గునుకుల కిషోర్ తదితరులు పరిశీలించారు. విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ.. ఈ సంఘటన అత్యంత దురదృష్టకరమని, పాఠశాల సమయం 4 గంటలు ముగిసిన తర్వాత జరిగిందని, పాఠశాలలో నిర్మాణంలో ఉన్న భవన లింటల్ లెవెల్ సన్ సైడ్ ప్రమాదవశాత్తు పడి విద్యార్థి మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన చెప్పారు.

# త్రాగు, సాగు నీరు, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

## ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని రాజధాని అమరావతిలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని సమస్యలపై అధ్యక్ష అంటూ వివరించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రానికి 100 కిలోమీటర్ల పైబడి దూరంలో ఉన్న మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడి ఉందని, వైద్యం నోచుకోక అనేకమంది రోగ గస్తులుగా మిగిలి ఉన్నారని, మరి కొంతమంది ప్రాణాలు విడిచారని వివరించారు. ఎనిమిది మండలాల్లో ఉన్న ఉదయగిరి నియోజకవర్గంలోని కొన్ని మారుమూల గ్రామాలకు మంచినీటి సౌకర్యం లేదని తెలిపారు. మంచినీటి కోసం కిలోమీటర్ల మేర నడిచి వెళ్లాల్సిన పరిస్థితిలు ఉన్నాయని తెలిపారు. మెట్ట ప్రాంతంలో విశాలవంతమైన భూభాగం ఉన్నప్పటికీ సాగునీరు లేక బీడు భూములుగా ఉన్నాయని తెలిపారు. సాగునీరు అందిస్తే వేలాది ఎకరాలు బంజరు భూములుగా మారుతాయిని ఆయన తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ఉదయగిరి మరియు వింజమూరు ప్రభుత్వ వైద్యశాల లలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. క్లోరిన్ ప్రభావం వల్ల ఎంతోమంది క్లోరైడ్ బాధితులు ఉన్నారన్నారు. వారందరూ నెల్లూరు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుచేత ఉదయగిరి వింజమూరు లలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి సభాపతి ద్వారా విన్నవించారు. బిపి షుగర్ మిషన్లు చూడని ఎంతోమంది అభాగ్యులు ఉన్నారని అందుచేత హెల్త్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సభాపతి ద్వారా అసెంబ్లీలో మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మెట్టవాసులకు వైద్య ఖర్చులు తగ్గించి ఆరోగ్య భద్రత కల్పించాలని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ కోరారు.

# పెండింగ్‌లో ఉన్న రోడ్లు, బ్రిడ్జిలు, ప్రాజెక్టుల పురోగతి ఏమిటి?

## వివరాలు తెలపాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరిన వైసీపీ ఎంపీ బీఎంఆర్



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** ఏపీ, నెల్లూరు జిల్లాలో పెండింగ్లో ఉన్న రోడ్ ఓవర్ బ్రిడ్జెస్ (ఆర్‌ఓబీ, రోడ్ అండర్ బ్రిడ్జెస్ (ఆర్.యు.బీ) ప్రాజెక్టుల పురోగతి ఏమిటని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ శుక్రవారం రాజ్యసభలో కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరారు. వైసీపీ ఎంపీ బిఎం ఆర్ ప్రశ్నకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ లెవెల్ క్రాసింగ్‌లకు (యల్సీయస్) బదులుగా రోడ్డు ఓవర్ బ్రిడ్జి, రోడ్ అండర్ బ్రిడ్జి పనులను మంజూరు చేయడం అనేది భారతీయ రైల్వే యొక్క నిరంతర, డైనమిక్ ప్రక్రియ అని తెలిపారు. 2014-24 మధ్యకాలంలో భారత దేశంలో 11945 ఆర్‌ఓబీ, ఆర్.యు.బీలను నిర్మించామని, అందులో 269 ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించామని, వాటిలో 11 ఆర్‌ఓబీ, ఆర్‌యుబీలను 45 కోట్ల రూపాయలతో నెల్లూరు జిల్లాలో పనులు వివిధ దశలలో జరుగుతున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. యల్సీ మూసివేతకు సమ్మతి ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, అప్రోచ్ అలైన్మెంట్ ఫిక్సింగ్, జనరల్ అరేంజ్మెంట్ డ్రాయింగ్ ఆమోదం, భూ సేకరణ ఆక్రమణల తొలగింపు వంటి వివిధ అంశాలపై ఆర్‌ఓబీ, ఆర్.యు.బీ పనుల పూర్తి చేయడం, ప్రారంభించడం ఆధారపడి ఉంటుందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టిసారించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో వెనుకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోవడంలేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రోడ్ల గుంతలకు తట్టడు మట్టివేసిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. ఉదయగిరి వైద్యశాలలో ఇద్దరు వైద్యులు డిప్యూటేషన్పై వెళ్లినా వారి స్థానంలో ఎవర్నీ నియమించకపోవడంతో రోగులకు మెరుగైన సేవలందడంలేదన్నారు. వైద్యశాలలో రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన పరికరాలు నిరుపయోగంగా ఉండడం దారుణమన్నారు. యుద్ధప్రాతిపదికన ఉదయగిరి-నందవరం, ఉదయగిరి-బండగానిపల్లి ఘాటోడ్డు నిర్మాణాలను పూర్తి చేసి ప్రజల కష్టాలను తీర్చాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూములు. స్థలాలు కోల్పోయిన వారికి పూర్తి పరిహారం అందజేయాలన్నారు.. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన రైతులకు పెట్టుబడి సాయం అందించకపోవడం దారుణమన్నారు. పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ను త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంతంలో తాగు సాగునీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య, పరుద్దీన్ భాషా, కామాక్షమ్మ, పందిళ్ల వెం కటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మినుము పంట పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నేలటూరు గ్రామంలో సాగులో మినుము పంటను ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు చెన్నారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మినుము పంటలో ఎల్లోమె జాయిక్ వైరస్ తెగులు సోకినట్లు గుర్తించారు. తెగులు నివారణకు లీటర్ నీటికి 0.5 గ్రాముల అసటామాఫ్రైడ్ పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆంజనేయులనాయక్, ఏఈవో రాజశేఖర్ రెడ్డి, వీఏఏ స్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో వ్యవసాయ విస్తరణపై సబ్-మిషన్ లక్ష్యాలు, పనుల వివరాలు ఏమిటి.?

## రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విస్తరణ పై సబ్-మిషన్ యొక్క లక్ష్యాలతోపాటు ఈ పథకం కింద చేసిన పనులు, వాటి ద్వారా కలిగిన స్థిరమైన ప్రయోజనాలను వివరించాలని రాజ్యసభలో శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సమాధానం ఇస్తూ సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, విస్తరణ యంత్రాంగాన్ని బలోపేతం చేయడం సబ్- మిషన్ ఆన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అభివృద్ధి, ఆహారం, పోషక భద్రత, రైతుల సామాజిక, ఆర్థిక సాధికారత సాధించటం ఈ సబ్ -మిషన్ యొక్క మరొక లక్ష్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో 2020-21 ఆర్థిక సంవత్సరంలో 3,52,044 మంది రైతులు ఈ పథకం కింద వివిధ విస్తరణ కార్యకలాపాల ద్వారా ప్రయోజనం పొందారని, రైతుల శిక్షణ, ఎక్స్పోజర్ సందర్శన, ప్రదర్శనలు, కిసాన్ మేళాలు, వ్యవసాయ పాఠశాలలు మొదలైన విస్తరణ కార్యకలాపాల ద్వారా రైతులకు లబ్ధి చేకూరిందని కేంద్ర మంత్రి తెలిపారు. 2020-21 సంవత్సరానికి రూ.19.14 కోట్ల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి తాత్కాలికంగా కేటాయించామని, అయితే అందులో కేవలం 50శాతం మాత్రమే అంటే రూ.9.57 కోట్లు రాష్ట్రానికి విడుదల చేసామని కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ తెలిపారు.

# సచివాలయానికి సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాల బహుకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ చిత్రపటాలను జనసేన పార్టీ ఉదయగిరి మండల ఇంచార్జ్ కల్లూరి సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శకునాలపల్లి సచివాలయంలో బహుకరించి, స్వీట్స్ పంచి తమ ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. సురేంద్ర రెడ్డి మాట్లాడుతూఎన్డీఏ కూటమి అఖండ మెజారిటీతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా శకునాలపల్లి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చిత్రపటాలను పంచాయతీ కార్యదర్శి కరిముళ్ళ కి అందించడం జరిగింది. వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో చేయలేని పనులు కూడా ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో నెలరోజుల్లోనే చేయడం జరిగిందని, ముఖ్యంగా మెగా డీఎస్సీ, అన్నా క్యాంటన్స్, వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ పెంపు, సామాన్య కుటుంబాలకు ఉచిత ఇసుక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా ఎన్నో పథకాల అమలు చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర, టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి వెంకట సుబ్బారెడ్డి, కరంపూడి కేశయ్య, కేశవనారాయణ, లక్ష్మయ్య, మాలకొండయ్య, తిరుపతయ్య, జార్జ్, ఆనంద్, నరసింహులు, మహేష్, నవీన్, అంకయ్య, సచివాలయం సిబ్బంది కరిముళ్ళ, అనూష, తేజ టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు కే సాధ్యం

▶ కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బ్రాహ్మణ కాక పంచాయతీలోని బిట్-1, బిట్-2 సచివాలయలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ల చిత్రపటాలను కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల సుధాకర్, ఉప సర్పంచ్ దగుమాటి మాల్యాద్రి రెడ్డి, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వంటేరు జయ చంద్రా రెడ్డి, జలదంకి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మధు రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు హనుమారెడ్డి, మారెళ్ళ బ్రహ్మారెడ్డి, బండారు తిరుపతి రెడ్డి, వంటేరు రాకేష్, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ్ చైతన్య, మధు, నాయకులు స్వర్ణ కొండప నాయుడు, వల్లేపు ఏడుకొండలు, గంగపట్నం మాలకొండయ్య, మునగాల తిరుమలరెడ్డి, అంకపనాయుడు, అప్పలనాయుడు, పచ్చా పెంచల నాయుడు, వేలమూరి పాండురంగా రెడ్డి, దేవరపల్లి కృష్ణారెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, జీలుమూడి వేణుగోపాల్ రెడ్డి, వినయ్‌కుమార్ రెడ్డి, మేదరమెట్ల శేషారెడ్డి, వంటేరు వెంకారెడ్డి, దగుమాటి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వం భావోద్వేగమైన ప్రయాణం



గునుకుల కిషోర్ జనసేన సిటీ నాయకులు

**నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీలో ప్రతిష్టాత్మకంగా సభ్యత నమోదు మార్కు చూపించాలని కోరుకుంటున్నానని గునుకుల కిషోర్ తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా కార్యకర్తల కోసం జనసేన పార్టీ అధ్యక్షులు ఇన్సూరెన్స్ చేయడం శుభ పరిణామము అన్నారు. ప్రమాదం జరిగితే కార్యకర్తలకు రూ. 50వేల భీమా, దురదృష్టవశాత్తు వ్యక్తిని కోల్పోతే రూ. 5లక్షలు వారి కుటుంబాలకు ఇవ్వడం అనేది ఒక చారిత్రాత్మక ఘట్టమని కొనియాడారు. మా జనసేన నాయకులు అనుదీప్, శ్రీకాంత్, మనోజ్ తదితర నాయకులు ప్రజా కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు తిరిగినపుడు జనసేన పార్టీకి,మా పవన్ కళ్యాణ్ గారికి ఉన్న ప్రత్యేకతను గుర్తించామని తెలిపారు. జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ క్రియాశీలకు సభ్యత్వాన్ని సభ్యత్వ నమోదులో జనసేన మద్దతు దారులని చేర్చే మహత్తర కార్యక్రమాన్ని అందరూ ముందుకు తీసుకెళ్లి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గునుకుల కిషోర్ కోరారు.

# ఆగస్టు 2 వరకు కుష్టు వ్యాధి, ఎల్‌సీడీసీ సర్వే



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి ఎండీటీ (మల్టీ డ్రగ్ తెరఫీ) మందులు వాడితే అంగవైకల్యమును నివారించవచ్చునని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎం.మోహన్ రావు అన్నారు. శుక్రవారం ఆయన పొదలకూరులోని ఎమ్మార్వో కాలనీ సందర్శించారు. వైద్యసిబ్బంది చేస్తున్న సర్వేను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనుమానిత కేసులు సంఖ్యలను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం చేపట్టే ఎల్సిడిసి, ఎసిడిఆర్ఎస్ సర్వేల ద్వారా లెప్రసి కేసులను గుర్తించి 2027 సంవత్సరానికి కుష్టు వ్యాధి రహిత దేశంగా భారతదేశాన్ని నిలబెట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఎల్సిడిసిఅనే కార్యక్రమంలో భాగంగా జులై 18వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ వరకు జరిగే సర్వేలో కుష్టు వ్యాధిని గుర్తించడం జరుగుతుందని ఎవరికైనా పాలిపోయిన లేదా రాగి రంగు మచ్చలు లేదా స్పర్శ లేని మచ్చలు, చెమట పట్టని మచ్చలు, ఇలాంటివి ఉన్న ఎడల వెంటనే సిబ్బందికి ఆరోగ్య సిబ్బందికి తెలియజేయడం ద్వారా వీరికి త్వరితగతిన ఎండిటి అనే మాత్రల ద్వారా చికిత్స ప్రారంభించడం వలన వారిని అంగవైకల్యం నుండి కాపాడవచ్చునని కనుక విద్యార్థులు కూడా కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ వాత్సల్యంతో మెలగవలసినదిగా ప్రజలకు చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎం.మోహన్ రావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆంజనేయ వర్మ, ఆరోగ్య విస్తరణాధికారి టి.రవి కుమార్, ఎంఎల్ హెచ్ పి సుమాంజలి, ఆరోగ్య సహాయకులు ఎం.రాధా కుమారి, సాని శివ ప్రసాద్, ఆశలు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేని 15 వాహనాల సీజ్..

రెండు లక్షల జరిమానా విధింపు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో శుక్రవారం నెల్లూరు రవాణా శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట వివిధ వాహనాలను ఆపి తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 15 వాహనాలను సీజ్ చేసి రెండు లక్షల రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంవీఐ బాల మురళీకృష్ణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ కంపల్సరీ అని, సోషల్ మీడియాలో హెల్మెట్ వాడనవసరం లేదని వచ్చే వార్తలను నమ్మవద్దని సూచించారు. నెల్లూరు జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ చందర్ ఆదేశాల మేరకు గత పది రోజులుగా దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఆయనతో పాటు నెల్లూరు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయంకు సీఎం, డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే చిత్రపటాల బహుకరణ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ఉమామహేశ్వరపురం గట్టాల సుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు సమక్షంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పంచాయతీ కార్యాలయంకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, కావలి నియోజకవర్గం శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణ రెడ్డి ఫోటోలను శుక్రవారం ఉమామహేశ్వరపురంలోని పంచాయతీ కార్యదర్శి కృపమయికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు ఆధార్ కార్డ్ అప్డేట్స్ ప్రోగ్రాం



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** రాపూరు పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆధార్ కార్డ్ అప్డేట్స్ జరుగుతుందని రాపూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రాపూరు పంచాయతీ కార్యాల యంలో ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల పిల్లలు ఆధార్‌కార్డు అప్డేట్ చేసుకోవాలని ఆయన తెలిపారు. రాపూరు గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెంలో ఆధార కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో డి. ఈశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆమె ఆధార్ నమోదు ప్రక్రియ రిజి స్ట్రేషన్ లను పరిశీలించారు. ఈ ప్రత్యేక ఆధార్ కేంద్రం ఈనెల 27వ తేదీ వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుం దని ప్రతి ఒక్కరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరి దేవిగా సంతాన లక్ష్మి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి బీసీ కాలనీ సమీపంలో శ్రీ సంతాన లక్ష్మి అమ్మవారు శుక్రవారం భక్తులకు శాకాంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆషాడ మాస శుక్రవారం సందర్భంగా అర్చకులు అమ్మ వారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

### అరాచక పాలనకు 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా..

# జగన్‌కు మార్పు రాలేదా..!

- జగన్ ఢిల్లీ ధర్నా రాజకీయ నాటకం
- కావలి మాజీ ఎమ్మెల్యే వేణుగోపాల్ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేయడం రాష్ట్ర సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు ఉద్దేశించిన రాజకీయ నాటకమని కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బ్రాహ్మణక్రాక లోని వంటేరు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రజలు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల లో టిడిపి అభ్యర్థులకు అఖండ విజయం అందించిన నెల్లూరు జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు నియోజకవర్గాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఏపీ శాసనసభ సమావేశాలు జరుగుతుంటే పాల్గొనకుండా జగన్ దిల్లీ పారిపోయి అక్కడ ధర్నా చేసి అబాసు పాలయ్యారని పేర్కొన్నారు. రెడ్‌బుక్ అంటూ జగన్ కలవరిస్తున్నారని, ఆయన చేసిన దుర్మార్గాలే అందులో ఉన్నాయని పేర్కొన్నారు. శాంతి భద్రతలపై చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేస్తుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. వినుకొండలో జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులిమి వారిని పరామర్శించేందుకు వెళ్లి అక్కడ పథకాల గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. తప్పుడు ప్రచారాలతో బురద చల్లే కార్యక్రమంలో భాగంగా దిల్లీ వెళ్లి ధర్నా చేశారని, అక్కడ చనిపోయిన 36 మంది పేర్లు అడిగితే సమాధానం చెప్పలేకపోయారని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కూటమి కార్యకర్తలపై కేసులు పెడితే వాటిని చంద్రబాబు వివరాలతో సహా చూపించారన్నారు. అవినీతిపరుడు, నేరస్థుడు అయిన వ్యక్తిని శాసనమండలిలో నాయకుడిగా ఎన్నుకోవడం, అవినీతి, అరాచకపాలనకు 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌లో మార్పు రాలేదన్నారు. వైఎస్సార్సీపీ భూస్థాపితం అవడానికి ఎంతో కాలం పట్టదన్నారు. ఎస్సీ ఎస్టీలు, బీసీ, మైనారిటీలపైనా గత ప్రభుత్వ హయాంలో దాడులు జరిగాయని దళిత డ్రైవర్ సుబ్రమణ్యాన్ని వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు హత్యచేసి డోర్ డెలివరీ చేశాడని తెలిపారు. డాక్టర్ సుధాకర్, అమర్నాథ్ గౌడ్, ఇలా వందల మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. లేని దిశా చట్టాన్ని ఉన్నట్టు నమ్మించి ఆ పేరిట పోలీసు స్టేషన్లు కూడా ఏర్పాటు చేసి చట్ట విరుద్ధంగా వ్యవహరించారని అన్నారు. అమరావతి రైతులపైనా కేసులు పెట్టి వేధించారన్నారు. పరదాలు కట్టి, చెట్లు నరికివేసి, దుకాణాలు, ఇళ్లు మూయించేసి దౌర్జన్యంగా మాజీ సీఎం జగన్ పర్యటించేవారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దగుమాటి మాల్యాద్రి రెడ్డి, చేవూరు జనార్దన్ రెడ్డి, బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్, బిజెపి నాయకులు మారేళ్ళ బ్రహ్మారెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# క్రియాశీలక సభ్యత్వం నమోదు మన భాద్యత




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ మీడియా ప్రతినిధి నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో ఆరో డివిజన్ నాయకుడు కె.వి.ఆర్ ఆధ్వర్యంలో డివిజన్లో జనసేన మద్దతుదారులకు జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. నెల్లూరు సిటీ అబ్జర్వర్ గునుకుల కిషోర్, జనసైనికులు భవన నిర్మాణ కార్మికుల సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రియాశీలక సభ్యత్వ నమోదు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళల బాధ్యత అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జెండా పట్టి నడుస్తున్న జన సైనికులను ఏ విధంగా కాపాడుతున్నారో అనేదానికి నిదర్శనం ఈ క్రియాశీలకు సభ్యత్వ నమోదు కుటుంబ పెద్ద కోల్పోయిన కార్యకర్తలకు జనసేన పార్టీ తరఫున ఒక ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం ఎంతో ఆసరాగా నిలుస్తుంది. జనసేన పార్టీ తరఫున పనిచేస్తున్న కార్యకర్తలందరూ ఈ కార్యక్రమం గర్వంగా భావించాల్సిన అవసరం ఉంది క్లిష్టమైన పొత్తును ఏర్పరిచి రాజధాని నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయలు, పోలవరం పూర్తయితే ఎన్నో లక్షల ఎకరాలకి నీరు అందే పరిస్థితి ఉన్నందున 12వేలకు కోట్ల రూపాయలు కేంద్రం నుంచి విడుదల చేయించడానికి కీలకపాత్ర వహించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించటానికి అదేవిధంగా అన్ని వర్గాలకు న్యాయం చేయడంలో సఫలీకృతులు అవుతారని, ప్రజలందరూ నమ్మారు దానికి అనుగుణంగానే ఆయన అడుగులు పడుతున్నాయి ప్రజలందరూ జనసేన పార్టీకి క్రియాశీలక సభ్యత్వ నమేదు చేసుకుని మరింత మద్దతు చేకూర్చాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా పూర్తి చేస్తున్న కేవీఆర్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయోత్సవ ర్యాలీ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కార్గిల్ విజయ్ దివాస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుప్తా అశోక్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు నగరంలోని వైఎంసి గ్రౌండ్ నుండి గాంధీ బొమ్మ వరకు సుమారు 1500 మంది విద్యార్థులు, యువత, జాతీయ వాదులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో అత్యంత వైభవంగా జాతీయ జెండాలతో విజయానికి వీర చిహ్నామైన కాగడాలతో విజయోత్సవ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వంశిధర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు మాచిరాజు వెంకటేష్, మదన్ సాయి రెడ్డి, సాయి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి తిరుపతి నాయుడు, కృష్ణ సాయి నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పనిరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కర్ణం సుభాషిని, బిజెపి జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్, భారతీయ జనతా పార్టీ వివిధ మోర్చా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌ను పరామర్శించిన కొండ్రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో నెల్లూరులోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన 20వ డివిజన్ వైసీపీ ఇన్చార్జ్ రావు. శ్రీనివాసరావు (ఆర్ఎస్ఆర్) ను నెల్లూరు విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శుక్రవారం మెడికవర్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. ఈ మేరకు ఆర్ఎస్ఆర్ ఆరోగ్యం అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య సమయంలో భయపడకుండా ధైర్యంగా ఉండాలని ఆర్ఎస్ఆర్‌కు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి సూచించారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి ఆకాంక్షించారు. మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రావు శ్రీనివాసరావును పరామర్శించిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసునాయుడు, స్టేట్ మాజీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాసులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గునపాటి రమేశ్ రెడ్డి, సీహెచ్ సూరిబాబు, షేక్ ఆలీ, ఆర్.అమర్, వారాల లక్ష్మీ నారాయణ, దాసరి రాజేష్ బాబు, జూబేర్ భాయ్, తదతరులు ఉన్నారు.

## శిక్షా సప్తహ్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ఎంఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు శుక్రవారం మండల పరిధి లోని శకునాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మిక తనిఖీ చేసి 5వ రోజు జరుగుతున్న శిక్ష సప్తహ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్ష సప్తహ్ కార్యక్రమాలు ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారము ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలని శుక్రవారం కార్యక్రమం అయిన డిజిటల్ వనరుల వినియోగంపై విద్యా ర్థులకు తెలియజేస్తూ ప్రతి పాఠశాలలో డిజిటల్ వనరుల స్థితిని నిర్ధారించుకుంటూ వాటిని తప్పనిసని వినియోగంలోకి తేవాలని ఐఎఫ్‌పీ ప్యానల్స్, స్మార్ట్ టీవీలు, కంప్యూటర్స్, మొబైల్స్ వినియోగం, వాటి ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థి డిజిటల్ వనరుల వినియోగంపై అవగాహన చేసుకునే విధంగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. తదుపరి పాఠశాల యొక్క అటెండెన్స్ రిజిస్టర్స్, పీఎం పోషణ్ రిజిస్టర్స్‌ను తనిఖీ చేసి రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేటెడ్గా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పీవీ రత్నం పాల్గొన్నారు.

## నేడు రాపూరు మండల సర్వసభ్య సమావేశం



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** రాపూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కుమ్మరగుంట ప్రసన్న అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం రెండు గంటలకి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ (రాపూరు జడ్పిటిసి సభ్యురాలు) ఎంపీటీసీ సభ్యులు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరుకావాలని ఆయన కోరారు.

## పోర్టు రోడ్ జంక్షన్‌లో ప్రమాదం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** పోర్టు రోడ్ జంక్షన్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాచలం మండలం పోర్టురోడ్డు జంక్షన్లో శుక్రవారం ఓవర్ స్పీడ్‌తో వచ్చిన వ్యాను విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. వ్యాన్ డ్రైవర్, క్లీనర్ ఇరువురు పూటుగా మద్యం సేవించి ఓవర్ స్పీడ్‌తో డ్రైవ్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. అదృష్టవశాత్తు డ్రైవర్, క్లీనర్లకు ఎటువంటి ప్రమాదం జరగలేదని, వ్యాను ఓవర్ స్పీడ్‌తో వచ్చి ఢీకొనడంతో విద్యుత్ స్తంభం ముక్కలైందని స్థానికులు పేర్కొన్నారు.

# సమస్యలపై గల మెత్తిన టీడీపీ నాయకులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైసీపీ ఐదేళ్ల పాలనలో మేజర్ పంచాయతీ అయిన ఉదయగిరి అభివృద్ధిని పాలకులు, అధికారులు మరిచారని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, పలువురు టీడీపీ నాయకులు అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం రైతు సేవా కేంద్రం-1లో ఎంపీడీవో దేరకొండ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో ఎక్కడ చూసినా పారిశుధ్యం ఆధ్వాన్నంగా ఉందన్నారు. వీధిదీపాలు వెలిగిన దాఖాల్లేవన్నారు. మురికి కాలువల్లో పూడికతీయకపోవడంతో మురుగునీరంతా రోడ్లపై ప్రవహిస్తూ ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నా యన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం నాసిరకంగా జరగడంతో ప్రజలకు అవస్థలు తప్పడంలేదన్నారు. పట్టణంలో కుక్కలు, ఆవులు స్వైరవిహారం చేస్తున్నా పట్టించుకొన్న పాపా నపోలేదని ధ్వజమెత్తారు. మార్కెట్ ఉన్నా కూరగాయలు, చేపలు ఆరుబయట విక్రయిస్తుండడంతో ట్రాఫిక్కు అంతరాయం కలగడంతోపాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనసంచారం ఉన్న ప్రదేశాల్లో మరుగదొడ్లు లేకపోవడంతో ప్రజలు అవస్థలు వర్ణనాతీతంగా మారాయన్నారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ సభకు రాకపోవడం దారుణమన్నారు స్పందించిన ఎంపీడీవో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, హెచ్ఈ వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు బొజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా, నందానీ, సజిల్, అలీజాన్, నరసింహా, బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పు సుల్తాన్ స్వాతంత్ర సమరయోధుడు అనడం ఎంతవరకు సబబు



**బిజెపి స్టోన్ హౌస్ పేట మండల అధ్యక్షుడు పైడామాని ఆదినారాయణ**

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆరవ డివిజన్ పరిధిలోని బిజెపి కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ స్టోన్ హౌస్ పేట మండలాధ్యక్షులు పైడిమాని ఆదినారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఐ నేతలు పదేపదే టిప్పు సుల్తాన్ స్వాతంత్ర సమరయోధులు అనడం ఎంతవరకు సబబు అని, నెల్లూరులో టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఎన్ని విధాలుగా అడ్డుకావాలో తమకు తెలుసునని ఈ అంశంలో భారతీయ జనతా పార్టీ హిందూ సంస్థలు వెనక్కు వెళ్లే ప్రశ్న లేదన్నారు. జిల్లా అధికారులు ఇకనైనా ఈ సమస్యపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గోద్రలో ఏం జరిగిందని ఈ సిపిఐ నాయకులకు తెలుసా అని ప్రశ్నించారు. గుజరాత్ లోని గోద్రాలో జరిగిన అల్లర్లకు ప్రధాని నరేంద్ర మోడీ హోమ్ మినిస్టర్ అమిత్ షాలు కారణమని ఆరోపించిన సిపిఐ నాయకులకు ఒక సవాలుగా చెబుతున్న గోద్ర అల్లర్లకు కారణం రైలు భోగిల్లో ప్రయాణిస్తున్న హిందూ సాధువులను చంపడమే కాదా ఆ సంఘటన. అంతటి నరమేధం వీరి కంటికి కనిపించదా అని ప్రశ్నించారు. దమ్ము ధైర్యం ఉంటే ప్రధాని హోంమంత్రులపై చేసిన ఆరోపణలను నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు నరాల సుబ్బారెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సృజన తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను సక్రమ రికార్డులతో నడపాలి

**- ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాములు**



వాహనాల రికార్డులు పరిశీలిస్తున్న ఎంవిఐ రాములు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వాహనాలను సరైన రికార్డులు కలిగి నడపాలని, వాహనాలను నడిపేవారు తప్పకుండా లైసెన్సులు కలిగి ఉండాలని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పలు వాహనాలను తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు అపరాధరుసుము విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు తప్పకుండా రికార్డులు అన్నీ సక్రమంగా ఉండాలన్నారు. రికార్డులు లేకుండా వాహనాలను నడపడం మోటర్ వెహికల్ చట్టప్రకారం నేరమని, కేసులు కూడా నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. డ్రైవర్లు కూడా తప్పకుండా లైసెన్సులు కలిగి ఉండాలని, ఎట్టిపరిస్థితిలోనూ చట్టాలు ఉల్లంఘించరాదని, రవాణా నియమావళి పాటించాలని రాములు సూచించారు.

# ముత్తుకూరు ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా వంశీకృష్ణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం ముత్తుకూరు మండల కేంద్రం ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా వంశీకృష్ణ నియామకం కావడం జరిగింది. అల్లూరులో పనిచేస్తున్న ఆయన ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన **మేజర్‌న్యూస్‌తో** మాట్లాడారు. రిజిస్ట్రేషన్ శాఖకు అధిక రాబడి వచ్చే విధంగా బాధ్యతలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ విధానంలో దళారి పాత్ర లేకుండా చూస్తామని అన్నారు. ప్రజలు నేరుగా కార్యాలయంకు వచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ పనులు చేయించుకోవాలన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురియై మూడు గేదెల మృతి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయితీ గ్రామంలో శుక్రవారం ఉదయం పొలాల్లో మేత కోసం వెళ్లిన నాలుగు గేదెలపై 11 కెవి విద్యుత్ లైన్ వైర్లు తగలడంతో గేదెలు అక్కడే మరణించాయని, గేదెలు రైతు ద్వారా కొండయ్యగా గుర్తించారు. గేదెల విలువ సుమారు రెండున్నర లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో వరుస రైలు ప్రమాదాలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంట రైల్వే స్టేషన్ దక్షిణం క్యాబిన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఒంగోలు వైపు వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో 144 రైల్వే గేటును మూసివేశారు. సంఘటన స్థలానికి రైల్వే కార్మికులు చేరుకొని మరమ్మత్తులు పనులు ప్రారంభించారు. గూడ్స్ పట్టాలు తప్పిన కారణంగా పలు రైళ్లకు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్, ఎడిఆర్ఎం శ్రీనివాసరావు, పిసిఎస్ఓఆర్ వెంకట రమణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పనులను పరిశీలించారు.

## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రేవూరులోని పంట పొలాలను ఏఓ శ్రీనివాస చక్రవర్తి శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పంటల సాగు, మందుల వాడకం, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ సాంప్రదాయ ఎరువుల వాడకాన్ని పెంచాలని, పంటలకు నత్రజని వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

**అసంపూర్ణంగా ఆగిన నాడు-నేడు**

# పనులకు ఇది డేంజర్ బెల్స్

- నిధులు పంపక నాడు-నేడుని జాప్యం చేసిన వైసీపీ ప్రభుత్వానిదే
- విద్యార్థి మృతి తీవ్ర బాధాకరం జనసేన కిషోర్ గునుకుల

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పాఠశాలలో గోడకూలి తొమ్మిదో తరగతి చదువుతున్న గురు మహేంద్ర (14) అనే విద్యార్థి మృతి నెల్లూరులో ఘోర విషాదం చిన్న కేఎన్ఆర్ స్కూలు గోడకూలి విద్యార్థి మృతి బోరుమంటున్న తల్లిదండ్రులు విద్యార్థులు సంఘటన స్థలానికి చేరుకున్న జనసేన పార్టీ జిల్లా నాయకులు కిషోర్ గునుకుల నాడు-నేడు కింద నిలిచిన పనులకు ఫండ్స్ పంపకుండా ఎన్నో స్కూల్ ఇదేవిధంగా నిరుపయోగంగా ఉన్నాయి గంటల వ్యవధిలో అధికార గణం అప్రమత్తమైనప్పటికీ నాడు నేడు కింద పనులు ఆగిన స్కూల్ల వద్ద రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలి మంత్రి నారాయణ రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తక్షణమే స్పందించి బాధ్యతలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వారు స్వయంగా వచ్చి బాధితులకు బాధితులు కుటుంబాలకు అందజేస్తారు బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని హామీ ప్రభుత్వం తరపున 5 లక్షల పరిహారాన్ని డా:పొంగురు నారాయణ ప్రకటించారు.



# ప్రభుత్వ వసతిగృహాల్లో మౌళికవసతులు కల్పించాలి : ఏవీఎస్


ఆర్డీవో మధులతకు వినతిపత్రం అందజేస్తున్న ఏవిఎస్ నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్నీ మౌళికవసతులు కల్పించాలని ఆంధ్ర విద్యార్థిసంఘం నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం వారు ఆత్మకూరు ఆర్డీవో కె.మధులతకు ఒక వినతిపత్రం సమర్పించారు. శిధిలావస్థలకు చేరిన భవనాలస్థానే నూతన పక్కాభవనాలు నిర్మించాలని, అన్ని వసతిగృహాల్లో మౌళికవసతులు కల్పించాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. ఈసందర్భంగా ఆంధ్ర విద్యార్థిసంఘం నియోజకవర్గ కన్వీనర్ మహంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ వసతి గృహాల్లో చాలావరకు మౌళికవసతులు కరువయ్యాయని, వర్షం కురిస్తే కురవడంతోపాటు కొన్ని భవనాలు కూలిపోయే పరిస్థితిగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆసమయంలో విద్యార్థులు ప్రాణాలుఅరచేతిలో పెట్టుకొని కాలం గడపాల్సి ఉంటుందన్నారు. ఆత్మకూరులోని ప్రభుత్వ బిసి కళాశాల వసతిగృహం అధ్వాన్నంగా ఉందన్నారు. మన నియోజకవర్గంలోని మర్రిపాడు, రేవూరు వసతిగృహాలు కూడా దయనీయంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం వసతిగృమాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం పరిశీలించాలని, ఆలోచించాలని, తగు చర్యలు తీసుకోవాలని మహంత్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవ చూపి నియోజకవర్గంలోని వసతి గృహాలకు పక్కాభవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏవిఎస్ నాయకులు శ్రీరామ్, ఆదిత్య, పూర్ణేష్, తిరుమల, ఆశిష్, శ్రీను, ఆశిక్, మనోజ్‌లు పాల్గొన్నారు.

## వెన్నవాడలో ప్రత్యేక గ్రామసభ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ సభను సర్పంచ్ జగన్నాధం లక్ష్మమ్మఅధ్యక్షతన నిర్వహించారు. గ్రామానికి సంబంధించిన అన్ని అంశాలను గురించి చర్చించారు. గ్రామాభివృద్ధి, అవసరాలు, సమస్యలు, తాగునీరు, పారిశుధ్యం, జలజీవన్‌మిషన్, వీధిదీపాలు తదితర అంశాలనుగురించి చర్చించారు. అన్ని అంశాలపై నివేదికలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచిస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చెత్తను సేకరించే డస్ట్‌బిన్‌లను ప్రజలకు పంపిణీ చేశారు. మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు కంభంశెట్టి ప్రమీల, జనసేన నాయకుడు పసుపులేటి శ్రీరామ్, తెలుగుదేశం నాయకుడు ఏలూరు కిరణ్‌కుమార్ నాయుడులు పాల్గొని మాట్లాడుతూ.. అవసరమైన ప్రతిపాదనలు తయారుచేస్తే వాటిని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి నిధులు మంజూరుచేయించి సమస్యలు, అవసరాలు తీరుస్తామని పేర్కొన్నారు. జలజావన్‌మిషన్, స్వచ్ఛభారత్ మిషన్, పారిశుధ్యం తదితర అంశాలను గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,పలువురు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ప్రముఖశైవక్షేత్రంగా కాశీవిశ్వేశ్వరాలయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో అత్యంతప్రసిద్ధి, స్థలమహత్యం, నిత్యం శివనామస్మరణం, దీపధూపనైవేద్యాలతో అలరారుతున్న శ్రీ అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరాలయం (శివాలయం) విశేషాదరణ పొందుతూ భక్తుల కొంగు బంగారంగా అలరారుతోంది. కాశీవిశ్వేశ్వరుని పేరుతో ఈ శివాలయం ఉండగా ఇక్కడ ప్రధాన అర్చకులు కూడా బ్రహ్మశ్రీమేళ్ళ చెరువు శివకుమార్‌శర్మ (శివయ్య స్వామి) శివుని నామధేయంతో ఉండడం, ఆయన అధ్యాత్మికత, పౌరోహిత్యంలో సాటిలేని మేటిగా ఉంటూ రాష్ట్ర అర్చక పురోహితసంఘ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ శివాలయంలో నిత్యం పూజలు, అర్చనలు, భక్తుల కోలాహలం, ప్రత్యేకపూజలతో శివనామ స్మరణంతో మార్మోగుతుంటుంది. అపార అనుభవం, అధ్యాత్మికచింతన, అపార పౌరోహిత్య సంపద కలిగిన శివయ్యస్వామి ఆధ్వర్యంలో ఆలయం భక్తులతో కళకళలాడుతూ శివరాత్రి, కార్తీకమాసం తదితర దినాల్లో వేలాదిమంది భక్తులతో వేడుకలు నిర్వహిస్తూ కోలాహలంగా ఉంటోంది. ప్రతినిత్యం స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేపూజలు, అభిషేకాలు, నైవేద్యాల సమర్పణం తదితర కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. గతంలో అధ్యాత్మిక వ్యక్తిగా ఉన్న పుల్లయ్యస్వామి ఆత్మకూరు చెరువు సమీపంలో స్థలమహత్యం ఉందని గ్రహించి చిన్నపాటి ఆశ్రమం ఏర్పాటు చేసుకొని ఉంటూ ఆస్థలాన్ని 1957లో రిజిస్టర్ చేయించి శివాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. నువ్వురుపాడుకు చెందిన చల్లాయానాదిరెడ్డి, ఆత్మకూరుకు చెందిన దోర్నాదుల చిన్నపెంచలరెడ్డి, చిన్నిశేషయ్య, శింగంశెట్టి వెంకట్రామ్‌శెట్టి తదితరులు ప్రప్రధమంగా శివాలయం నిర్మాణానికి ఆర్థికసామందించారు. అనంతరం పలువురు దాతలు భూరివిరాళాలివ్వగా శివాలయం నిర్మాణం జరిగింది. 1986లో స్వామివారి, అమ్మవార్ల నూతన విగ్రహాలు, నందీశ్వరుని విగ్రహ ప్రతిష్టలు జరిగాయి. అయితే ఆలయంలో నిత్యపూజలు స్థబ్దతగా ఉండడంతో దువ్వూరుకు చెందిన మేళ్ళ చెరువు శివకుమార్‌శర్మను ఈ ఆలయ ప్రధాన అర్చకులుగా రప్పించారు. నాటి నుండి ఆలయంలో నిత్యధూపదీప నైవేద్యాలు, నిత్యపూజలు, అభిషేకాలు, తదితరాలతో ఆలయం భక్తుల విశేషాదరణ పొందసాగింది. సూర్యకిరణాలు నిత్యం ఆలయంలో స్వామివారి విగ్రహంపై పడుతుండడం అత్యంత విశేషంగా భావిస్తుంటారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి–అరవిందమ్మలు తమవంతుగా ఆలయానికి విరాళం ఇవ్వడంతోపాటు అమెరికాలో ఉంటున్న తమ కుమార్తె, అల్లుడు మైథిలి, కార్తికేయరెడ్డిలు 10లక్షల రూపాయల విరాళం సమకూర్చి ఆలయ ప్రాంగణంలో కళ్యాణమండపం నిర్మించగా శివరాత్రి నాడు ఇదే మండపంలో అత్యంత కోలాహలంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. రిటైర్డ్ ఎల్ఐసి ఆఫీసర్, అభిరామ్ హాస్పిటల్ చైర్మెన్ కోడూరు నారాయణరెడ్డి, ఆయన సతీమణి, ప్రభుత్వ జూనియర్‌కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రస్థుత మున్సిపల్ కౌన్సిలర్ కౌసల్యమ్మల సహకారంతో శివాలయం ప్రాంగణంలో శ్రీషిరిడిసాయినాధుని మందిరం నిర్మించారు. అర్చకులు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో శివరాత్రి, విజయదశమి నవరాత్రులు, కార్తీకమాసపూజలు తదితర కార్యక్రమాలు, అయ్యప్పదీక్షా కార్యక్రమాలు, ఇరుముడి కార్యక్రమాలు అత్యంత భక్తిప్రపత్తులతో వేడుకగా నిర్వహిస్తుంటారు. ఆలయంలో విఘ్నేశ్వరుడు, శ్రీ కాశీవిశ్వేశ్వరుడు, శ్రీఅన్నపూర్ణాదేవి, నవగ్రహాలు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నాగేంద్రుడు, తదితర విగ్రహాలున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఒక రావిచెట్టు, ఒక వేపచెట్టు ఒకటిగా పుట్టి పెరుగుతుండడంతో ప్రతిఏటా ఈ చెట్లకు అశ్వత్థనారాయణకళ్యాణం నిర్వహిస్తుంటారు. ప్రతిసోమవారం ప్రత్యేక పూజలు, శుక్రవారం రాహువుకేతువు పూజలు, ఆశ్వయుజ, కార్తీకమాసాల్లో అమ్మవారికి చండీపారాయణం, చండీ హెూమాలు, మహాకుంకుమార్చన, మహన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు నిర్వహిస్తుంటామని, 27కెజిల బియ్యంను ముత్తయిదువులచే ఒక్కో గింజ వంతున ప్రోగుచేయించి స్వామివారికి లింగోద్భవకాలంలో అన్నాభిషేకం చేస్తుంటామని శివకుమార్‌శర్మ పేర్కొన్నారు. శివరాత్రి నాడు కళ్యాణోత్సవం, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటామని ఆయన వివరించారు. ప్రతిఏటా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని ఆకర్షణీయంగా అలంకరించి భక్తులందరికీ కళ్యాణోత్సవం తిలకించేలా, అందరికీ స్వామి, అమ్మవార్ల దర్శనం లభించేలా ఏర్పాట్లు చేస్తామని శివయ్యస్వామి పేర్కొన్నారు. శివరాత్రినాడు ఒక్కో కార్యక్రమానికి ఒక్కో దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించనున్నారని, మహాన్యాసపూర్వక ఏకాదశిరుద్రాభిషేకం, అమ్మవారికి చందనాలంకారంకు ఉభయకర్తలుగా తాళ్ళూరు చంద్రశేఖర్–పుష్పగలత దంపతులు వ్యవహరిస్తారని, పార్థివలింగ రుద్రాక్ష లింగాభిషేకం, త్రిశతాధిక కలశాభిషేకంకు ఉభయ కర్తలుగా పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి–రాధిక దంపతులు వ్యవహరిస్తారని, స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవానికి ఉభయకర్తలుగా డాక్టర్ దేవిరెడ్డి కార్తికేయరెడ్డి–మైథిలి (యుఎస్ఏ) దంపతులు, బమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి–కవిత దంపతులు వ్యవహరిస్తారని, రాత్రి అష్టోత్తరశతకలశాభిషేకంకు ఉభయకర్తలుగా పి.జవహర్‌లాల్– రమణమ్మ దంపతులు వ్యవహరిస్తారని, అన్నాభిషేకంకు కుక్కపల్లి శ్రీనివాసులు నాయుడు–కిరణ్మయి దంపతులు వ్యవహరిస్తాంని, ఈ కార్యక్రమాలతోపాటు రాత్రి జాగరణకు భక్తుల కాలక్షేపం కోసం కూచిపూడి, భరత నాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తుంటామని శివయ్య స్వామి వివరించారు.


ఆలయంలో విశ్వేశ్వరస్వామివారు


ఆలయంలో అన్నపూర్ణాఅమ్మవారు


ఆత్మకూరులోని శివాలయం


ఆలయముఖద్వారం


ఆలయ ప్రధాన అర్చకులు మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ

# విధుల్లో సమయపాలన నిర్దిష్టంగా పాటించండి : కమిషనర్





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ పనులలో ప్రతిరోజు నిర్దిష్టమైన సమయపాలనను కార్మికులంతా పాటించేలా పర్యవేక్షించాలని శానిటేషన్ విభాగం అధికారులను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక తడికల బజార్, తోటబడి, పత్రి వారి వీధి, స్టోన్ హౌస్ పేట, కాంతమ్మ ఆశ్రమం, ఏసీ నగర్ తదితర ప్రాంతాల్లోని మస్టర్ పాయింట్లను కమిషనర్ శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలోని సిబ్బంది క్రమం తప్పకుండా మస్టర్ పాయింట్లలో హాజరు వేయించుకోవాలని, కార్మికులంతా నిర్దేశించిన రక్షణ ఉపకరణాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అనంతరం తోటబడి, పప్పుల వీధి, వాటర్ ట్యాంక్ లలోని తాగునీటి పంపింగ్ స్టేషనులను కమిషనర్ పరిశీలించారు. పంపింగ్ స్టేషన్లో తాగునీటి నాణ్యత పరీక్షలను ప్రత్యక్షంగా కమిషనర్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిరోజు నిర్దేశించిన సమయానికి తాగినీటి సరఫరా ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, షిఫ్టులవారీగా క్రమం తప్పకుండా వాల్వ్ ఆపరేటర్లు విధులు నిర్వర్తించేలా పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం స్థానిక చిల్డ్రన్స్ పార్క్ ను కమిషనర్ సందర్శించారు. టికెట్ కౌంటర్ వద్ద కమిషనర్ ప్రత్యక్షంగా ఐదు రూపాయల టికెట్ కొనుగోలు చేసే పార్క్ లోపలికి ప్రవేశించారు. పార్కులో నిరుపయోగంగా, శిథిలావస్థలో ఉన్న ఫౌంటైన్లను పరిశీలించి, గతంలో వినియోగిస్తున్న మ్యూజికల్ నైట్ ఫౌంటెన్ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ క్రీడా వస్తువులు, వ్యాయామ పరికరాలను పరిశీలించి వాటి పునరుద్ధరణకు అవసరమైన మరమ్మత్తు చర్యలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పార్కు నేమ్ బోర్డ్‌ను విద్యుత్ వెలుగులతో ఉండేలా నూతనంగా రూపొందించాలని సూచించారు. పార్కులోని పిచ్చి మొక్కలు, వ్యర్ధాలను పూర్తిగా తొలగించి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని కమిషనర్ తెలియజేశారు. పార్కులోని స్విమ్మింగ్ పూల్ నిర్వహణ తీరు, చిన్నపిల్లల కోసం స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో తీసుకుంటున్న రక్షణ చర్యలు, పూల్‌లో వినియోగిస్తున్న నీటి ప్రమాణాలను అధికారులను అడిగి కమిషనర్ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ ఈ.ఈ సంజయ్, సిబ్బంది, శానిటేషన్ విభాగం సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యుత్ దీపాల వెలుగులకు ఎక్కడ అంతరాయం కలగకూడదు

నగర పర్యటనలో భాగంగా కమిషనర్ వివిధ ప్రాంతాల్లో పర్యటించి విద్యుత్ వీధి దీపాల పనితీరును పరిశీలించారు. కొన్ని కూడళ్ళలో తక్కువ వెలుగు ఇచ్చే దీపాలు ఉండటం గమనించిన కమిషనర్, అత్యంత కాంతిని అందించు దీపాలను వాటి స్థానంలో అమర్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వైరింగ్ లోపాలు, కాలిపోయిన దీపాల స్థానంలో నూతన విద్యుత్ దీపాలను వెంటనే అమర్చాలని, నగరవ్యాప్తంగా విద్యుత్ దీపాల వెలుగుకు ఎక్కడ అంతరాయం వాటిల్లకుండా ప్రతిరోజు పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ విద్యుత్ విభాగం డిఈ నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## సైనికుల దేశభక్తి, త్యాగాలను

# యువత ఆదర్శంగా తీసుకోవాలి





- భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి
- నెల్లూరు తాతయ్య బడిలో కార్గిల్ దివస్ రజతోత్సవ కార్యక్రమం
- సైనికులకు నివాళిగా మొక్కలు నాటిన విద్యార్థులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సైనికుల ధైర్యం, త్యాగం, దేశభక్తిని యువతరం ఆదర్శంగా తీసుకుని నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాల పునాదుల మీదే భారతదేశ శాంతి, సౌఖ్యాలు ఆధారపడి ఉన్నాయని, వారి స్ఫూర్తిని ప్రేరణగా తీసుకుని యువతరం అవినీతి, నిరక్షరాస్యత, సామాజిక – లింగ వివక్షల వంటి సామాజిక జాడ్యాలను రూపు మాపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవాలను పురస్కరించుకుని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులోని తాతయ్య బడిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలను నిర్వహించి బహుమతులుగా పుస్తకాలను అందజేశారు. కార్యక్రమ అనంతరం కార్గిల్ అమర వీరులకు నివాళిగా, అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. కార్గిల్ విజయ దివస్ రజతోత్సవాలను పురస్కరించుకుని నాటిన ఈ మొక్క నుంచి విద్యార్థులు స్ఫూర్తిని పొంది జీవితంలో ఉన్నత స్థితికి ఎదగాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ పేరిట ఒక మొక్క

నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, నెల్లూరు డివిజన్ సామాజిక వన విభాగం, శుభమస్తు షాపింగ్ మాల్, వారధి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సాగుతున్న అమ్మ పేరిట మొక్క కార్యక్రమాన్ని ఈరోజు కోటమిట్ట కృష్ణమందిరం వద్ద గల ప్రాథమిక పాఠశాల, వెంగళరావు నగర్‌లో ఉన్న తాతయ్య బడిలో నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మోపురమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం లో గ్రామ దేవత శ్రీ మోపురమ్మ తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా ఈరోజు అనగా 26-07-2024 శుక్రవారం ఉదయం 10 గంటలకు అమ్మవారి సన్నిధిలో సహస్ర కుంకుమార్చన భక్తుల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తీర్థ ప్రసాదాలు, అమ్మవారి దీవెనలు అందుకున్న భక్తులు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ధర్మకర్త మండల సభ్యులు పలు గ్రామల భక్తులు పాల్గొన్నారు.

## విడవలూరులో నేత్రదానం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరు కామాక్షి నగర్‌లో నివాసముంటున్న పాలకీర్తి పోలమ్మ (65) నేత్రాలను కుటుంబ సభ్యులు శుక్రవారం దానం చేశారు. వారి కథనం మేరకు పోలమ్మ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె నేత్రాలను మనసేవా సంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌కి దానం చేసినట్లు తెలిపారు. ఆమె నేత్రలను ఐ టెక్నీషియన్ వేణు సేకరించినారు.

# ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

### కుప్పూరుపాడు గ్రామంలో విషాదఛాయలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఏఎస్ పేట మండలం కుప్పురుపాడు గ్రామానికి చెందిన టి.వెంకట సుధీర్ (40) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నెల్లూరులో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న టి.వెంకట సుధీర్ రెండు రోజుల క్రితం తన సొంత గ్రామమైన ఏఎస్ పేట మండలం కుప్పూరుపాడు గ్రామానికి వెళ్తూ గ్రామ సమీపంలో కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన వెంటనే తనతండ్రి వెంకటేశ్వర్లకు సమాచారం అందించాడు. వెంటనే స్పందించిన తల్లిదండ్రులు 108 వాహనానికి సమాచారాన్ని అందజేశారు 108 వాహనంలో చికిత్స నిమిత్తం నెల్లూరు హాస్పిటల్‌కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం వెంకట సుదీర్ మృతి చెందినట్లు తెలిపారు ఈ మేరకు ఏఎస్ పేట పోలీసులు నెల్లూరుకు వెళ్లి వెంకటసుదీర్ మృతదేహానికి పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించారు మృతుడు వెంకట సుదీర్‌కు భార్య లావణ్య ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు వెంకట సుదీర్ ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో కుప్పురుపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## స్మశాన వాటికను పరిశీలించిన సర్పంచ్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం పంచాయతీ పరిధిలోని హిందూ స్మశాన వాటికను శుక్రవారం సర్పంచ్ బూదూరు లక్ష్మి పరిశీలించారు. అభివృద్ధి కోసం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా తాగునీరు, పారిశుధ్యం ,ప్రధాన రహదారులను మరమ్మతులు చేయిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ తో పాటు టిడిపి నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, నీలం మల్లికార్జున యాదవ్, షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, శంకర్ రాజు సతీష్, అక్కయ్య గారి ఏడుకొండలు, మనీ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.